
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# పక్కదారి పడుతున్న ఇసుక రవాణా..!

**కర్ని గ్రామ పాఠశాలకు 150 ట్రాక్టర్ల ఇసుక పర్మిషన్**

**రీచ్ దగ్గర నామమాత్రంగా ఆర్ఐ, విఆర్ఎలు**

**కర్ని గ్రామంలో విఆర్ఎల ముందు వెళ్తూ పక్కనే డంపు చేస్తున్న ఇసుక మాఫియా**


**మా కావలి కారులో ఆర్ఐ ఉన్నాడు అంటూ తప్పించుకుంటున్న తహసిల్దార్**

**చిట్యాల గ్రామంలో బిజెపి వర్సెస్ టిఆర్ఎస్ ఇసుక పంచాయతీ**



ఇసుకను డంప్ చేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో రోజు రోజుకు ఇసుక మాఫియా రెచ్చిపోతూ ఉంది.ఇసుకపంచాయతీ తహసిల్దార్‌లకు తల నొప్పిగా మారింది. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసింది. అయితే సిసి రోడ్ల నిర్మాణానికి ఇసుక అవసరం ఉండగా పంచాయతీరాజ్ అధికారులు ఇసుక అనుమతి కోరుతూ తహసిల్దార్ లకు అనుమతి పత్రాన్ని ఇవ్వడం కొరకు లెటర్ రాస్తున్నారు. దీని సాకుగా పెట్టుకుని గ్రామాల నుంచి ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి యదేచ్ఛగా రాత్రి,పగలు తేడా లేకుండా ట్రాక్టర్లతో టిప్పర్లతో ఇసుకను తరలిస్తూ లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా చిట్యాల గ్రామంలో బిజెపి కార్యకర్తలకు టిఆర్ఎస్ కార్యకర్తలకు ఇసుక పంచాయతీ ప్రారంభమైంది. గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి తన అనుచరుల యొక్క ట్రాక్టర్లను మాత్రమే తహసిల్దార్‌తో అనుమతి పత్రాలు తీసుకువచ్చి యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కొందరు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కొందరు నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు వచ్చాయి.అనంతరం అధికారి రోజువారిగా కొన్ని ట్రాక్టర్లకు ఇసుక అనుమతిస్తామని చెప్పినట్లు సమాచారం. ఈ సమాచారం గత నాలుగు రోజుల నుంచి చిట్యాల వాగు నుంచి కర్ని గ్రామంలో ప్రైమరీ స్కూల్ కంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు దాదాపు 450 క్యూబిక్ మీటర్ల ఇసుక కోరుతూ తహసిల్దార్‌కు పంచాయతీ అధికారి చార్ట్ పర్మిట్ లెటర్ ఇచ్చారు. దీని సాకుగా పెట్టుకుని చిట్యాల గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి 16 ట్రాక్టర్లకు తహసిల్దార్ దగ్గర అనుమతి పత్రాన్ని పొంది గత నాలుగైదు రోజుల నుండి అనేక గ్రామాలకు మక్తల్‌కు కూడా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.కర్నె గ్రామం వద్ద విఆర్ఎలను అనుమతిపత్రం చూయించమని అడగగా అనుమతి పత్రంలో 25, 3,2020 అని పర్మిషన్ లెటర్‌లో ఉంది. దానిపై పెన్సిపల్‌తో రెండు,మూడు 2023 అని దిద్ది ఉంది. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లకు కనీసం ట్రాక్టర్ల నంబర్లు కూడా లేకపోవడం విడ్డూరంగా ఉంది. విఆర్ఎల దగ్గర ఏ ట్రాక్టర్ వస్తుంది, ఏ ట్రాక్టర్ వెళ్తుంది ఎన్నిట్రాక్టర్ల ఇసుకపాఠశాలలో వేశారు అని విఆర్ఎలు రాసుకోకుండా ఉన్నారు.ఇదేంటి అని కొంతమంది రిపోర్టర్లు ప్రశ్నిస్తే మీకు కావాల్సింది చేసుకోండి అంటూ మీడియాపైన దురుసుగా ప్రవర్తించారు. మరీ ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేయాల్సిన రెవెన్యూ పోలీస్ అధి కారులు తమకేమీ తెలియనట్లు ఉన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి చిట్యాల గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను నిలుపు దల చేయాలని కర్నె, చిట్యాల గ్రామస్తులు కోరుతున్నారు.



పర్మిట్ లెటర్‌లో పెన్సిల్‌తో దిద్దిన దృశ్యం

**తహసిల్దార్ తిరుపతయ్య వివరణ....**

వివిధ గ్రామాలలో ప్రభుత్వం ఇచ్చిన సిసి రోడ్లు డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలల కంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ అధికారులు తమను అనుమ తి కోరుతూ ఇసుక రిక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే చిట్యాల, కర్ని గ్రామాల కు నేడు దాదాపు 16 ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వడం జరిగింది. అక్కడ ఆర్ఐ, విఆర్ఎలు పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. అక్కడ ఏదైనా మిస్ చేసినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆలయాభివృద్ధికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే..



**వెల్దండ, మార్చి 02 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో వెలిసిన పెద్దమ్మ తల్లి ఆలయాభివృద్ధికి సర్పంచ్ దార్లకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆలయ నిర్వాహకులకు రూ.1లక్ష విరాళం అందించారు. అదే విధంగా గ్రామాభివృద్ధికై రూ.5లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు ప్రొసిడింగ్ కాపీని ఎమ్మెల్యే గ్రామస్తులకు అందించారు. ఆలయాభివృద్ధికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, గోరెట్ల జగన్‌యాదవ్, మెండె మల్లేష్, గొలుసం మల్లేష్, వెంకటయ్య,లక్ష్మణ్‌దాస్ తదితరులు ఉన్నారు.

# గ్యాస్ ధరలపై..

# ఢిల్లీలో పోరాటం..!

**- మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ ధరలు పెంచారు**

**- పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం**

**- ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్**

**- గ్యాస్ ధరలకు నిరసనగా మహబూబ్‌నగర్‌లో భారీ ధర్నా**





తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నాలో పాల్గొన్న మంత్రి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త :** దేశంలో మరోసారి గ్యాస్ ధరలు పెంచి కేంద్రం నడ్డి విరుస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు.పెరిగిన గ్యాస్ ధరలపై సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో చేపట్టిన భారీ ధర్నాలో మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఎర్రటి ఎండలో ఖాళీ సిలిండర్లతో మహిళలతో ధర్నాలో కూర్చొని కేంద్రానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడుతూ 2014లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ఒకేసారి అధికారంలోకి వచ్చాయని, సీఎం కేసీఆర్ ఇవ్వని హామీలు సైతం నెరవేర్చి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ప్రధాని మోడీ మాత్రం 2కోట్ల ఉద్యోగాలు, నల్లధనం పేదలకు పంచడం లాంటి హామీలు నెరవేర్చకుండా మోసం చేశారని గుర్తుచేశారు. పైగా 2014కు ముందు రూ.400 ఉన్న సిలిండర్ ధరలు రూ.1200 చేశారని ఎద్దేవా చేశారు. పెట్రోల్,డీజిల్ ధరలు కూడా రాత్రికి రాత్రే పెంచుకుంటూ పోతున్నారని ఇలా అయితే పేదల బతుకులు ఏం కావాలని ప్రశించారు. మహిళా దినోత్సవం వరకు గ్యాస్ ధరలు తగ్గించకుంటే లక్షలాది మంది మహిళలతో రైళ్లలో కదిలివచ్చి ఢిల్లీలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. 2కోట్ల ఉద్యోగాలిస్తామన్న మోడీ ఉన్న ఉద్యోగాలు తొలగిస్తున్నాడన్నారు. ఎల్ఐసీ నుంచి రూ.50వేల కోట్లు అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టించి ఇప్పుడు ఆ నిధులు తిరిగిరాని పరిస్థితికి తీసుకొచ్చారని తెలిపారు. అంబానీతో కేంద్రం ప్రభుత్వం చీకటి ఒప్పందాల వల్ల పేదలు ఆ సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టి సుమారు రూ.12లక్షల కోట్లు ఆవిరయ్యాయని తెలిపారు. దేశంలోనే మొదటి లిథియం గిగా పరిశ్రమ మన వద్ద ఏర్పాటు అవుతుంటే ఆ పరిశ్రమను అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో పెద్దపెద్ద మంత్రి పదవులు వెలగబెట్టిన నేతలకు జిల్లాకు చేసింది శూన్యమన్నారు.ఓ మాజీ మంత్రి బంధువు పట్టణంలో కాంట్రాక్టు తీసుకొని మూడు వంతెనల పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ దందాలతో జనాలను పీల్చి పిప్పిచేసిన నేతలు ఇప్పు కులం,మతం పేరిట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ధర్నా అనంతరం మహిళలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైన్మన్ గంజి వెంకన్న,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్,గొర్రెలకాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్న యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ తాటిగణేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్,ప్రధాన కార్యదర్శి వినోద్, ఎంపీపీ సుధాశ్రీ,జెడ్పీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# వనపర్తిలో 3.3కోట్లతో అత్యాధునిక మార్కెట్..!

**భారతదేశపు అతిపెద్ద ఐ-క్లీన్ వేసైడ్‌ను వనపర్తిలో ఏర్పాటు చేసిన సిన్జెంటా..**

**మహిళా రైతులు అత్యంత సులభంగా వ్యాపారాలను చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక క్రెచ్..**

**తెలంగాణ లో సిన్జెంటా అతిపెద్ద వేసైడ్ మార్కెట్..**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



జ్యోతిప్రజ్వల చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి గ్లోబల్ కంపెనీ సభ్యులు



శాలువాతో ఎరిక్ ఫైర్వార్డ్ ను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి



గ్లోబల్ కంపెనీ సభ్యులతో కలిసి మొక్క నాటిన మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలవాలనే తెలంగాణ రాష్ట్ర ప్రయత్నాలకు పూర్తిస్థాయిలో తోడ్పాటునందించేందుకు సిన్జెంటా సిద్ధంగా ఉందని కంపెనీ గ్లోబల్ సీఈఓ జె ఎరిక్ ఫైర్వాల్డ్ అన్నారు. వ్యవసాయ రంగంలో అత్యధిక ఉత్పాధక, జాతీయ సరాసరి కంటే అత్యున్నత వృద్ధిరేటు (7.8%) కలిగిన తెలంగాణ రాష్ట్రంతో పాటు రైతులు, రైతు సమాజాభివృద్ధికి తోడ్పాటునందించడం పట్ల సిన్జెంటా సంతోషంగా ఉందని ఫైర్వాల్ట్ అన్నారు. బారతదేశంలో 3 రోజుల పర్యటన కోసం విచ్చేసిన ఫైర్వాల్గ్ తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లాలో దేశపు అతిపెద్ద గ్రామీణ వేసైడ్ మార్కెట్ లలో ఒకదానిని అంకితం చేశారు. ఈ వేసైడ్ మార్కెట్ ను సిన్జెంటా యొక్క ప్రతిష్టాత్మకమైన సీఎస్ఆర్ ఐ-క్లీన్(బోదించడం(ఇన్కల్‌కేటింగ్), శుభ్రత)క్లీన్లీనెస్), అభ్యాసం(లెర్నింగ్)విద్య, అవగాహన, నూతన అలవాట్లు ప్రోగ్రామ్ కింద నిర్మించారు. దాదాపు 51 020 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించిన ఈ అత్యాధునిక మార్కెట్‌ను రూ.3.3కోట్ల వ్యయంతో వనపర్తిలో నిర్మించి నిర్వహణ, కార్యక్రమాల కోసం వ్యవసాయ మార్కెటింగ్ బోర్డ్‌కు అందజేశారు.ఈమార్కెట్ దాదాపు 20వేల మంది రైతుల అవసరాలను తీర్చడంతో పాటుగా వారు తమ వ్యాపార కార్యక్రమాలను సురక్షితంగా చేసుకునే అవకాశం కల్పిస్తుంది. దీంతో పాటు జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న మార్కెట్ ద్వారా చుట్టుపక్కల 30గ్రామాల వినియోగదారులు సైతం ఇక్కడ సేవలను పొందవచ్చు. వ్యవసాయ రంగంలో సానుకూలమైన శాశ్వతమైన మార్పులను తీసుకురావడానికి పంటలను పండించే, రక్షించే విధానంలో సామూలమైన మార్పులను తీసుకువచ్చేందుకు మేము పెట్టుబడులు పెట్టడంతో పాటు ఆవిస్కరలు చేస్తాము. అగ్రగామి పంటల రక్షణ ఆవిష్కరణలు, సుప్రసిద్ధ విత్తనాలు, డిజిటల్ పరిష్కారాలను అందించడం ద్వారా రైతుల సంపదను ఎక్కడ ఉన్నా వృద్ధి చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో అత్యంత సహకారయుక్త, విశ్వసనీయ బృందంగా ఉండాలనేది మా ఆశయం అని ఫైర్వార్డ్ అన్నారు. ఈ మార్కెట్ ప్లేస్‌లో వినూత్న అంశం ఏంటంటే ఇది మహిళా రైతులకు ప్రత్యేక సదుపాయాలను అందిసునతంది. వీటిలో క్రేచ్, బేబీ ఫీడింగ్ రూమ్, క్రీడా ప్రాంగణాలు కూడా ఉన్నాయి. తద్వార ఇంటి వద్ద తమ పిల్లలను వదిలి రావడం వల్ల కలిగే ఆందోళనల నుంచి పూర్తి విముక్తి కలిగి మహిళా రైతులు తమ వ్యాపారం పై దృష్టి సారించేదుకు భరోసా కలిగిస్తుంది. సిన్జెంటా ఇండియా, ఎండి-కంట్రీ హెడ్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఐ-క్లీన్ ప్రాజెక్టు అసాధారణ విజయం సాధించి, దేశంలో వ్యవసాయ రంగంలో అత్యధిక వృద్ధి రేటు కలిగిన రాష్ట్రాలలో ఒకటిగా 7.8% వృద్ధితో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వికాసానికి తోడ్పాటునందించడం పట్ల చాలా సంతోషంగా ఉన్నామని అన్నారు. రైతు బంధు పథకం, మిషన్ భగీరథ, డ్రోన్ సర్టిఫికేషన్ వంటి ఆకర్షణీయమైన కార్యక్రమాలతో ఈ రాష్ట్రం వేగవంతమై అడుగులు వేస్తుందని ఈ ప్రయాణంలో వారితో కలిసి నడవడం సంతోషంగా ఉందన్నారు. సిన్జెంటా యొక్క ఐ-క్లీన్ ప్రోగ్రామ్ గణనీయమైన మార్పును తీసుకువచ్చింది. సామాజిక-ఆర్థిక ప్రభావం అంచనా ప్రకారం, ఐ-క్లీన్ మార్కెట్స్ వద్ద తమ ఉత్పత్తులను విక్రయిస్తున్న - మిగతా2లో..

## జిల్లాలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధపడకూడదు...

- కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 02 ప్రభాతవార్త:** మున్సిపాలిటి, గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం బిజనపల్లి మండలంలోని వెలుగొండ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్కరు మిగిలిపోకుండా ప్రతి ఒక్కరిని వైద్య శిబిరానికి తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి పరీక్షల విషయంలో కానీ, కంటి అద్దాల విషయంలో క్వాలిటీ కంట్రోల్ డీడియం ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. విరిగిపోయిన అద్దాలు ఉంటే పక్కకు పడేయాలని, ఎట్టి పరిస్థితుల్లోను వాటిని ఇవ్వొద్దని ఆదేశించారు. 161 మందికి వెలుగొండ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించినట్లు గుర్తించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి సుధాకర్‌లాల్, గ్రామ సర్పంచ్ కుర్మయ్య, బిజనపల్లి తహసీల్దార్ అంజిరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం..



హత్ సే హత్ జోడో కార్యక్రమంలో నాగం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 02 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. బిజనపల్లి మండలం సల్కారిపేట గ్రామంలో హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి నాగం జనార్ధన్‌రెడ్డి ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ప్రజా వ్యతిరేక -మిగతా2లో..

## పట్టుదలతో చదవాలి..!

- పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవి నాయక్



తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ రవి నాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 2,ప్రభాతవార్త :** రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు ఏంటీ, తెలుగు, మ్యాథ్స్ సబ్జెక్ట్స్‌పై కలెక్టర్ జి రవినాయక్ విద్యార్థులతో ముఖాముఖీ ద్వారా తెలుసుకున్నారు. ఈమేరకు గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేశారు. పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతిలో రవీంద్రనాథ్ పాఠం చెబుతుండగా విద్యార్థులను కొన్ని ప్రశ్నలను అడిగి వారి పరిజ్ఞానాన్ని అడిగి పరీక్షించారు. తరగతి గదిలో మొత్తం 56 మంది విద్యార్థులకుగానూ 20మంది హాజరుకావడంపై కారణాలను అడిగారు. పెళ్లిళ్ల కారణంగా విద్యార్థులు రాలేదని ఎంఈవో వెంకటయ్య, ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వగా పదో తరగతి విద్యార్థులకు సెలవులు మంజూరు చేయొద్దని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో సాయంత్రం ఇస్తున్న అల్పాహారంపై ఆరా తీశారు. అంతకముందు తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అన్ని విభాగాలను పరిశీలించారు. ధరణి స్లాట్స్‌పై తాసిల్దార్ రాంబాయిని ప్రశ్నించగా 10స్లాట్స్ బుక్ అయినట్లు తెలిపారు. అక్కడి నుంచి ఎండీపీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా ఎంపీపీ గదిని సందర్శించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ రాంబాబు,ఎంపీడీవో లక్ష్మీదేవి,ఎంఈవో వెంకటయ్య ఉన్నారు.

# కేంద్రం గ్యాస్ ధర పెంపుతో వంటింట్లో మంట..!

**ఉజ్వల స్కీం.. నరెంద్రమోదీ మాయాజాలం..!**

**అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**రేషన్ దుకాణాల్లో కాదు.. గ్యాస్ సిలిండర్లపై మోడీ బొమ్మను ముద్రించండి**

**బిజెపి నాయకులకు మహిళల చేతిలో చావుదెబ్బలు తినే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి**

**మహిళల ఉసురు తగిలి బిజెపి అంతంగాక తప్పదు**

**కేంద్రానికి సిగ్గు,శరం ఉంటే మహిళలకు సమాధానం చెప్పాలి**

**గద్వాల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**గ్యాస్ ధర పెంపుపై భగ్గుమన్న మహిళా లోకం**

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు మహిళల ధర్నా**

**కట్టెల పొయ్యితో నిరసన, రోడ్డుపైన వంటావార్పు**



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త :** నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం,ప్రభుత్వ ఆస్తులు అమ్మడం వంటి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని గద్వాల ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సరిత విమర్శించారు. గద్వాల జిల్లా కేంద్రం వైఎస్ఆర్ సర్కిల్ మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ప్రధానమంత్రి మోదీ, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలకు ఒకే నెలలో నాలుగుసార్లు పెంచడానికి నిరసిస్తూ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం కట్టెల పొయ్యితో నిరసన రోడ్డుపైనే వంటావార్పు నిర్వహించి మహిళలతో కలిసి ఎమ్మెల్యే భోజనము చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలనలో సామాన్యుల నడ్డి విరుస్తూ ధరలు పెంచుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వంటి ధరలు పెంచుతూ అనునిత్యం ప్రజలను దోచుకుంటూ కేంద్ర ప్రభుత్వం దేశం కోసం ధర్మం కోసం అంటూ సామాన్యుని రక్తాన్ని పీల్చుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఏదో రూపంలో ఇబ్బంది కలుగజేస్తూ అదేవిధంగా రైతులకు నల్ల చట్టాలను ప్రవేశపెట్టి రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయలేక ఎన్నో ఇబ్బందులు పెట్టి రైతులను ఆర్థికంగా చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చిన్నచూపు -మిగతా2లో..



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకరులు కావలెను.
విలేకరులు కావాల్సిన ప్రాంతాలు
నారాయణపేట జిల్లా : నారాయణపేట టౌన్,రూరల్, క్రైం,ధన్వాడ, మరికల్, మక్తల్‌మండలం,రూరల్, మాగనూరు,ఊట్కూరు,కృష్ణ, నర్వ,కోస్గి, రూరల్ టౌన్, దామరగిద్ద, మద్దూర్, కొత్తపల్లి
అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి
ఇంటర్వ్యూ తేది:
తేది: 6.03.2022 (సోమవారం) ఉదయం 11 గం.కు
నారాయణపేట ఆఫీస్‌లో
ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
సెల్ : 9912570490,8247274501

## చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఐక్యత చైర్మన్



**వెల్దండ, మార్చి 02 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గానుగట్టుతాండకు చెందిన మోడల్ పాఠశాల పీఈటీ రవీందర్‌నాయక్ కల్వకుర్తిలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మండల కేంద్రంలోని యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కళ్యాణవాగుతాండకు చెందిన నర్సింగ్‌నాయక్ అనారోగ్యానికి గురై యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చైర్మన్ వెంట తరుణ్, పంతులనాయక్, సభ్యులు రమేష్‌నాయక్, చంద్రశేఖర్, కొండలుయాదవ్, జగన్, వెంకటయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆచారి



**వెల్దండ, మార్చి 02 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అందోజు శ్రీనివాసాచారి మాతృమూర్తి అందోజు సత్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జాతీయ ఓబీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి శ్రీనివాసాచారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, చిందం కృష్ణయ్య, విజయేందర్‌రెడ్డి, దువ్వాసి రామస్వామి, శ్రీనివాసులు, జూలూరి బాలస్వామి, నర్సింహ్మా, గుద్దటి రామస్వామి, అంజన్‌కుమార్, వెంకటయ్య, మల్లేష్, కొండల్‌తో పాటు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చీమర్ల అర్జున్‌రెడ్డి



**వెల్దండ, మార్చి 02 ప్రభాతవార్త:** బొల్లంపల్లి గ్రామ పంచాయతీలో గల అంకమోనికుంట గ్రామానికి చెందిన ముకురాల రామకృష్ణ బుధవారం వ్యవసాయ పొలంలో ఊరేసుకొని మృతి చెం దాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి పరామర్శించి మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. అదే విధంగా గుండాల గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జంగయ్య సతీమణి లావణ్య ప్రమాద వశాత్తు గాయపడి మండల కేంద్రంలోని యెనమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. చీమర్ల అర్జున్‌రెడ్డి లావణ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నర్సి రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తానయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు ఉన్నారు.

## 2వ రోజు వంటావార్పుతో సమ్మె కార్యక్రమం



**కల్వకుర్తి, మార్చి 02 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్స్ హెల ప్ర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 3రోజుల సమ్మె సందర్భంగా 2వ రోజు నాగర్‌కర్నూల్ ఐసీడీఎస్ పీడీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన వంటా వార్పు కార్యక్రమానికి కల్వకుర్తి ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, రిటైర్మెంట్‌లో బెనిఫిట్స్ కల్పించాలని, లేని పక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు జానకమ్మ, ఉపాధ్యక్షురాలు శిరీష, అనసూయ, శోభావతి, పద్మ, సుజాత, విద్యావతి, సుజానమ్మ, లక్ష్మమ్మ, కమల తదితరులు ఉన్నారు.

## కేంద్రం గ్యాస్ ధర పెంపుతో వంటింట్లో మంట..!

**మొదటిపేజీ తరువాయి భాగం...**

చూస్తుందని ధ్వజమెత్తారు. ఎనిమిదేళ్ల పాలనలో 10,12 సార్లు గ్యాస్ ధర పెంచారని ధ్వజమెత్తారు. గత సంవత్సరం 2022 జులైలో గ్యాస్ ధరలు పెంచారు. మరో ఆరునెలల్లోపు నేడు 2023 ఫిబ్రవరి నాటికి మరోసారి గ్యాస్ ధరను పెంచారన్నారు. బిజెపి పాలకులకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలియదని కులం, మతం వంటి అంశాలతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడిపేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. అంబానీ, ఆదానిలకు లక్షల కోట్లు దోచిపెడుతూ పేదలకు పెనుభారం కలగజేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి వంటి సంస్థలను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయం దగ్గర మోటార్లకు మీటర్లు బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో రైతుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రపంచంలోని ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ రైతు రాజు కావాలని కలగన్న నాయకులు రైతు బాంధవుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ కుటుంబం భార్య,పిల్లలు సంసారం వంటి ఆలోచన లేని వ్యక్తి దేశానికి ప్రధానమంత్రి అయ్యారని, దీంతో పేదలు, మహిళలు ప్రజల బాధలు ఆయనకేం తెలుసని ప్రశ్నించారు. అందువల్లే సంసారభారం తెలియని వ్యక్తి కాబట్టి ప్రతిరోజు ఏదో ఒక ధరలు పెంచుతూ పేదలు, మధ్య తరగతి ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. ఇలాగే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తే ధర్నా పెద్ద ఎత్తున నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు మహిళా కోసం పోరాడే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ మాట్లాడుతూ ఎనిమిదేళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో నెలలోనే రూ. 500లకు పైగా గ్యాస్ ధరలు పెంచడం ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రతిపక్ష నాయకులను ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదని విమర్శించారు. హైదరాబాద్, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో ఉంటూ చుట్టపు చూపుగా వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాబర్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, వ్యవసాయ మారెనకట్ యార్డు మాజీ చైర్మన్ రామేశ్వరమ్మ, కౌన్సిలర్లు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, వివధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సింగిల్‌విండో, రైతుబంధు సమితి, ఆలయ కమిటి డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై వంటావార్పు నిర్వహిస్తున్న దృశ్యం



మహిళలతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

# హాత్ సే హాత్ జోడో యాత్ర దిగ్విజయం చేయాలి..

**మక్తల్,మార్చి02 ప్రభాతవార్త :** ఏఐసిసి ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలలో అందరు కలసికట్టుగా పనిచేసి యాత్రను దిగ్విజయం చేయాలని నారాయణపేట డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి కోరారు. సమన్వయకర్త వేణుగౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు కంభం శివకుమార్‌రెడ్డిలు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన హాత్ సే హాత్ జోడా యాత్రపై మక్తల్, నారాయణపేట నియోజకవర్గంలోని అన్ని మండల, పట్టణ అనుబంధ సంఘాల అధ్యక్షులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల పాటు జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రను నాయకులు అందరు కలసికట్టుగా పనిచేసి రెండు నియోజకవర్గాలలో యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో, వార్డులో,ఇంటింటికి వెళ్లి గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను యాత్ర ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అదేవిదంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పార్టీ తరఫున పోరాటం చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌పై రైతులకు వివరించాలన్నారు. త్వరలో నారాయణపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని కుంభం శివకుమార్‌రెడ్డి ప్రకటించారు. 50 మందికి పైగా ముఖ్య నాయకులు పార్టీలోకి తిరిగి వస్తున్నారన్నారు. నాయకులు ఎక్కడున్నా శివన్నకే ఓటేస్తారని శివకుమార్‌రెడ్డి పునరుద్ఘాటించారు.

రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను ఖాళీ చేస్తామని, వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజుగౌడ్, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కున్సీ సుగప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహులు ముదిరాజ్, జి. సుధాకర్ వివిధ మండలాల అధ్యక్షులు సదాశివరెడ్డి, బాల్‌రెడ్డి, ఎం.డి గౌస్, విద్యాసాగర్‌గౌడ్, విఘ్నేశ్వర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, రాజప్పగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవిందర్‌రెడ్డి, కౌన్సిలర్ సలీం, రఘుబాబు, బోయ శరణప్ప, మహిమూద్, ఖురేషి, యూసుఫ్‌తాజ్, అచల్,నర్సింహారెడ్డి, చెన్నయ్య సాగర్, అనిల్, భీంప్రకాష్, బోయిన్‌పల్లి రాములు, బొంబాయి హన్మంతు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణపేట డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి

### ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు

# ఉచిత విద్యను అందించాలి...

### -జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులుకు వినతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 02 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు అన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారికి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో జర్నలిస్టుల కుటుంబాల్లోని ఇద్దరు పిల్లలకు ఉచితంగా విద్య అందించే విధంగా సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అబ్దుల్లాఖాన్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు పలు నియోజకవర్గాల్లో 2016 నుంచి జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా విద్య అందుతుందన్నారు. కొన్ని చోట్ల జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశాంపై డీఈఓతో చర్చించామన్నారు. ఎక్కడైన ఇబ్బందులు ఉంటే జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకొని రావాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీయూడబ్ల్యూజేహెచ్143 జిల్లా, తాలూకా, మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు



ఎంపిపికి వినతి పత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు

**మల్దకల్, మార్చి 02 ప్రభాతవార్త :** మండల వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని గురువారం మల్దకల్ తహసిల్దార్ హరికృష్ణను, ఎంపిపి రాజారెడ్డికి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. మల్దకల్ మండలంలో వివిధ దినపత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న ఇళ్ల స్థలాలు లేకపోవడం పట్ల తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయని వారు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం అందజేస్తామని తెలిపిన విషయం ప్రకారం ప్రభుత్వము నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి జర్నలిస్టులను ఆదుకోవాలని వారు కోరారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్యలు పరిష్కరించాలని వారు వినతి పత్రంలో కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై జిల్లా కలెక్టర్‌తో చర్చించి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్దకల్ మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షుడు వీరయ్య, సలహాదారు ముకుందరావు, అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, జర్నలిస్టు సంఘం సభ్యులు దామల లక్ష్మినారాయణ, గోవర్ధన్‌గౌడ్, శ్యాంసుందర్, మురళీధర్‌గౌడ్, భీమరాయుడు, ఎన్. వెంకటేష్, మనోహర్, సత్యన్న, ఓబులేసు, నవీన్‌కుమార్‌రెడ్డి, తిరుమలేష్ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం..

### రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**గద్వాల ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త :** పట్టణంలోని 27వ వార్డులోని నేతాజీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్ మురళి ప్రారంభించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇందులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు, కళ్లజోడు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు మంచిగా ఉండాలని వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డెకృష్ణ, వీరేష్, వెంకటేష్, అల్తాఫ్, భాస్కర్, వీరన్న, యూత్ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



కంటి అద్దాలు అందజేస్తున్న చైర్మన్

### భూములు కోల్పోయిన రైతులకు సత్వరం

# న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

**గద్వాల ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త :** గట్టు ఎత్తిపోతల కాలువల క్రింద భూములు కోల్పోయిన రైతులకు సత్వరం న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కెటిదొడ్డి మండలంలోని మల్లాపురం తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గట్టు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూములు కోల్పోయిన రైతుల అవార్డు విచారణ నిమిత్తం రికార్డులను ఆకస్మికంగా పరిశీలించారు. రైతులు తమ సమస్యను విన్నవించగా వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించారు. జిల్లా కలెక్టర్ పర్యటించి కాలువల క్రింద భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలువలకు భూములు అప్పగించిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గట్టు రిజర్వాయర్ కట్టను పరిశీలించి ఇసుక, నల్లమట్టి కొరత లేకుండా భూసేకరణ సమస్య లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మల్లాపురం తండాలోని అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రానికి పిల్లలు సక్రమంగా వస్తున్నారా, భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడి టీచర్ పిల్లల ఆలన పాలన చూసేలా సమయపాలన పాటించి అంగన్‌వాడి కేంద్రాన్ని నడపాలని ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రంలో స్యామ్, మ్యామ్ పిల్లలు ఉంటే వారిపై శ్రద్ధ చూపాలన్నారు. అదేవిధంగా ఎంహెచ్ఎస్ స్కూల్ తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరవుతున్నారా, పిల్లల హాజరు శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల చదువుపట్ల శ్రద్ధ ఉండాలని తెలిపారు. కలెక్టర్‌తో పాటు ఆర్‌డిఓ రాములు, ఇరిగేషన్ అధికార రహీముద్దిన్, తహసిల్దార్ సుందర్‌రాజు, సర్పంచ్ శంకరమ్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



గట్టు ఎత్తిపోతల వద్ద పర్యటిస్తున్న కలెక్టర్



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఎంపీడీఓకు ఘన సన్మానం

**వెల్దండ,మార్చి 02 ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును ఎంపీడీఓ చాంబర్ జిల్లా మినిస్టీరియల్ రియల్ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ రేవంత్‌రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ మోహన్‌లాల్‌ల ఆధ్వర్యంలో ఎంపీడీఓను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. సన్మానించిన వారిలో సంఘం సభ్యులు నిచత, కార్యాలయ సిబ్బంది బాబాతో పాటు తదితరులు ఉన్నారు.



## వనపర్తిలో 3.3కోట్లతో అత్యాధునిక మార్కెట్..!

**మొదటిపేజీ తరువాయి భాగం...**

రైతుల ఆదాయం 49% వృద్ధి చెందింది. వారు మార్కెట్ లో అధిక సమయం వెచ్చించ గలుగుతున్నారు. మెరుగైన మౌలిక సదుపాయాల కారణంగా రోజు వచ్చే రైతుల సంఖ్య కూడా పెరుగుతుంది. సురక్షిత నీరు, సోలార్ లైట్స్, మూత్రశాల వంటి సదుపాయాల కారణంగా స్థానికరైతులు సమాజపు జీవనోపాధి అవకాశాలు దాదాపు 40% వృద్ధి చెందాయి. రైతులకు సహాయపడడానికి కట్టుబడడంతో పాటుగా వారికి ఆర్థికంగా తగిన సాధికారిత అందించేందుకు కృషి చేస్తోన్న సిన్జెంటా ఇండియా నిబద్దత గురించి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ అత్యాధునిక గ్రామీణ మార్కెట్ రైతుల ఆదాయం గణనీయంగా వృద్ధి చేయడంతో పాటుగా జీవితాన్ని సౌకర్యవంతంగా మారుస్తుంది అని అన్నారు. వనపర్తి జిల్లాలో రైతుల కోసం దేశంలోనే అతిపెద్ద గ్రామీణ మార్కెట్ ను నిర్మించిన సిన్జెంటా ఇండియాకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. సిన్జెంటా ఇండియా ఛీఫ్ సస్టెయినబిలిటీ ఆఫీసర్ డా. కెసి రవి మాట్లాడుతూ అత్యాధునిక వేసైడ్ మార్కెట్‌లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి.వీటిలో జాతీయ రహదారినుండి ప్రత్యేకంగా అప్రోచ్‌రోడ్,షెడ్లు,లైట్లు వంటివి ఉన్నాయన్నారు.మార్కెట్ స్టాల్స్, షెడ్ క్యాంటీన్, పిల్లలకు పాలిచ్చే గది, క్రీచ్ సదుపాయాలు వంటి ఈ ప్రాజెక్టు వినూత్నంగా మారుస్తాయని, మహిళా రైతులకు సురక్షిత ప్రాంతంగా మారుస్తాయన్నారు. ఈప్రాంతంలో దాదాపు 20%మంది మహిళలపై ఈకేంద్రం ప్రబావం చూపనుందని అన్నారు.



గ్లోబల్ కంపెనీ సభ్యులతో మంత్రి

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం..

**మొదటిపేజీ తరువాయి భాగం...**

విధానాలను వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను నాయకులు పూర్తిగా విస్మరిస్తున్నారని, నిత్యావసర ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మంచి పాలన అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.500లకే వంట గ్యాస్, రూ.2లక్షల రుణమాఫీ, 57 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్, నిరుద్యోగ భృతితో పాటు మొదలగు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చెక్కులు వారంలోపే జారీ చేయాలి..

### - ఉపకార వేతనాల బ్యాంక్ ఖాతాలను తక్షణమే ప్రారంభించాలి

### - వీసీలో కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 2,ప్రభాతవార్త :** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద బడ్జెట్ మంజూరై లబ్ధిదారుల ఎంపిక సైతం జరిగిన చోట బ్యాంకుల ద్వారా అందించే డీడీ చెక్కుల విషయం లో జాప్యం చేయొద్దని మంజూరైన వాటికి వారంలోపే డీడీలు, చెక్కులు ఇవ్వాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. గురువారం ఆయన తాసిల్దార్లు,రెవెన్యూ అధికారులతో పలు అంశాలపై తన క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇసుక జరిమానాలపై సమీక్షిస్తూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని, ఈ విషయమై తాసిల్దార్లు వారి స్థాయిలో ప్రతివారం సమీక్షించాలని పట్టుబడిన ఇసుకను ప్రభుత్వ పనులకు ఉపయో గించాలని ఆదేశించారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్ దరఖాస్తుల ను ఎక్కువ రోజులు పెండింగ్‌లో ఉంచొద్దని మంజూరైన చెక్కులు, డీడీలు జారీ చేయడంతో జాప్యం ఉండొద్దని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరుకై స్టూడెంట్స్ ఎక్కువగా ఉన్నచోట బ్యాంకులు తక్కువగా ఉండడం , బ్యాంకులు ఎక్కువగా ఉన్నచోట విద్యార్థులు లేకపోవడం వంటి కారణాల విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అలాకాకుండా విద్యార్థులు, బ్యాంకుల వారీగా విభజించి అందరికీ సకాలంక్ష ఖాతా ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కులం,ఆదాయం ధ్రువపత్రాలను 24గంటల్లోపే జారీ చేసే విధంగా చూడాలన్నారు.ప్రజావాణి దరఖాస్తులు,ఇతర ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఫైళ్లను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని,అర్బన్ హౌసింగ్ లబ్ధిదారుల వివరాలను అప్‌లోడ్ చేసే విషయంలో పురోగతి ఉందన్నారు. తాసిల్దార్లు రెవెన్యూ అంశాలపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వీసీలో అదనపు కలెక్టర్ సీతారామరావు,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ,హౌసింగ్ ఈఈ భాస్కర్, ఏడీ మైన్స్ విజయకుమార్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ రవి నాయక్

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత

■ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం అందించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపింది: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీఠ వేస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆరోగ్య భద్రతను అందిస్తుందని, ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం అందించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఆయన కొనియాడారు. కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన మమతకు మంజూరైన రూ.14వేలు, మల్లేష్‌కు మంజూరైన రూ.40వేలు, భాస్కర్‌కు మంజూరైన రూ.52వేలు, వెల్దండ మండల కేంద్రానికి చెందిన చిట్టెమ్మకు మంజూరైన రూ.14.500లు, ఎంజీ కాలని తాండకు చెందిన ఎం.లక్ష్మికి రూ.28వేలు, వి.దివ్యకు రూ.18వేలు, అజిలాపూర్ గ్రామానికి చెందిన ఎ.వినోద్‌కుమార్‌కు రూ.35వేలు, తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన ఎం.డీ.జహంగీర్‌కు రూ.60వేలు, మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన రాజుకు రూ.60వేలు, కుబ్యాతాండకు చెందిన సీతకు రూ.60వేలు, మనోహర్‌కు రూ.14వేలు, కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన సువర్ణకు రూ.32వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్కార్ పేదల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధానిలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిన పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలి



నట్టల నివారణ మందులను తాగిస్తున్న వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి

**వెల్దండ, మార్చి 2 ప్రభాతవార్త:** గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా తాగించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం మేకలకు, గొర్రెలకు పశువైద్యాధికారి శ్యాం సుందర్‌తో కలిసి గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి తాగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను తాగించాలని, మూగజీవాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉమా విజయేందర్‌రెడ్డి, జ్యోతి నిరంజన్, బీఎంసీ అధ్యక్షులు యాఖుబ్, పశువైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ్మా, ఫణీందర్, శ్రీనివాసులు, తిరుపతయ్య, బాలు, విజయేందర్, విశాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బీజేపీ ప్రభంజనం అధికార దిశగా అడుగులు వేస్తుంది



బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

**అమరచింత, మార్చి2 ప్రభాతవార్త:** త్రిపుర మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎలక్షన్‌లలో బీజేపీ ఉనికి లేని ఈ రాష్ట్రాలలో బీజేపీ ప్రభంజనం అధికార దిశగా అడుగులు వేస్తున్న సందర్భంలో అందులో భాగంగా అమరచింత బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ, ప్రజలకు స్వీట్స్ పంచడం జరిగింది.

## చలివేంద్రం ప్రారంభం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 2 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యూసుఫ్ తాజ్ ఆధ్వర్యంలో వార్డు నం 23లోని గుడ్‌లక్ దుకాణం దగ్గర ఏర్పాటు చేసి చలివేంద్రంను గురువారం డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి రబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీరుస్తూ చలివేంద్రం ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## వాహనాలకు సంబందించిన టాక్స్‌ని వెంటనే చెల్లించాలి: జిల్లా రవాణాశాఖ అధికారి

**వనపర్తి క్రైమ్, మార్చి 2 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రవాణాశాఖ వారు రవాణ వాహనదారులు టాక్స్ కట్టని వారు వెంటనే టాక్స్ కట్టాలని తెలిపారు. రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. రవాణ వాహనదారులు స్వతహాగా టాక్స్ కట్టుకుంటే 50% ఫైన్ మాత్రమే వస్తుంది. ఒకవేళ స్పెషల్ డ్రైవ్ లో వాహనం పట్టుబడితే 200%ఫైన్ వసూలు చేస్తారు కావున వెంటనే రవాణా వాహనదారులు అందరు వారి వాహనాల టాక్స్ వెంటనే ఈ సేవ లేదా రవాణాశాఖ కార్యాలయంలో సంప్రదించి కట్టుకోవాలని అలాగే ఫిట్నెస్, ఇన్సురెన్స్ చేయించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి రామేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



జిల్లా రవాణాశాఖ అధికారి రామేశ్వర్‌రెడ్డి

## బీదలను దోచి సంపన్నులకు పంచుతున్న మోదీ ప్రభుత్వం



**వనపర్తి టౌన్, మార్చి2 ప్రభాతవార్త:** బీజేపీ ప్రభుత్వం బీదలను దోచి ధనవంతులకు పంచుతుందని భారతీయ జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ విమర్శించారు. గురువారం వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంపుపై అంబేద్కర్ చౌక్‌లో ఖాళీ సిలిండర్ కు దండవేసి దండం పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు సిలిండర్ ధర రూ.410 ఉండగా2023నాటికి 1153 పెంచిందనిఅన్నారు. 9ఏళ్లలో రూ.735 పెంచారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కొద్దిగా ధర పెంచితే ఇప్పటికే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ బీజేపీ నాయకులు నానాయాగి చేశారని 735 ఎందుకు పెంచారని ప్రశ్నించారు. తాజాగా పెంచిన 50తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలో 500 గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని కేంద్ర, రాష్ట్రాలు సబ్సిడీ భరించి 500రూ. ఇవ్వాలని కోరారు. కార్పొరేట్ కు రూ.12లక్షలకోట్లు మాఫీ చేసి రైతులకు పేదలకు ఉచిత కరెంటు పెన్షన్లు వంటి ఉచితాలు వద్దంటున్నారని విమర్శించారు. ప్రజల సమస్యల అంటే వారికి మాత్రమే ముఖ్యమని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి బుదిద చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీరామ్, సీపీఐ పట్టణకార్యదర్శిరమేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, ఉదయ్ కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు అన్మగాల్ల రమణ, బాలరాజు, మహిళ సమాఖ్య నాయకులుజయ, వెంకటమ్మ, లావణ్య, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు

- కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, మార్చి 2, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుకుంటేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లు అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన విధంగా ముందుకెళ్లాలని ఉపాధ్యాయులను అనుసరిస్తూ చదువుకొని భవిష్యత్తులో తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులపై మంచి శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు సదానందగౌడ్, శ్రీనివాసులు, కౌన్సిలర్లుషేక్ ఏజాస్, గోరటి శ్రీనివాసులు, నాయకులుమసూద్, ఆనంద్‌గౌడ్, వెంకటేష్, దున్న సురేష్, శివ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం

## పని చేస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయు టీఎస్

- ◆ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డిని గెలిపించండి
- ◆ కేజీబీవీ టీచర్లకు స్కూల్ అసిస్టెంట్ స్కేల్ ఇప్పిస్తాం: మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ రావు

**పెద్దమందడి, మార్చి 2 ప్రభాతవార్త:** విద్యా రంగ సమస్యల పరిష్కార జెండాగా పని చేసునతన్న ఏకైక సంఘం పీఆర్‌టీయు అని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలరు పరిష్కారం కావాలంటే మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. గురువారం సంఘం అభ్యర్థి తరుపున పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు వరప్రసాద్‌తో కలిసి మండల పరిధిలోని మోజర్ల-మద్దిగట్ల ఉన్నత పాఠశాల, పెద్దమందడి ఉన్నత పాఠశాల, వెల్టూరు ఉన్నత పాఠశాల, కేజీబీవీ పెద్దమందడి, జగత్పల్లి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతే కేజీబీవీ టీచర్లకు త్వరలోనే స్కూల్ అసిస్టెంట్ స్కేల్ ను ఇప్పిస్తామని తెలిపారు. గతంలో 42రోజుల సకల జనుల సమ్మె కాలానికి వేతనాలు ఇప్పించడం మహిళ ఉపాధ్యాయులకు 90 రోజుల చైల్డ్ కేర్ లీవ్‌లు మంజూరు చేయించడం, 2020లో 30% పీఆర్సీ ఇప్పించడం పీఆర్సీబకాయిలు ఇప్పించిన ఘనతతన సంఘానిదేనని అన్నారు. పీఆర్‌టీయు టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డి సీరియల్ నెంబర్ 11పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా శాఖ బాద్యులు రణధీర్, సురేంద్రనాథ్, పి.ప్రసాద్, నితిన్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమందడి జూనియర్ కళాశాల ఎమ్మెల్సీ ప్రచారం చేస్తున్న పీఆర్‌టీయు సభ్యులు

## డీసీసీ బ్యాంకు రుణాల ద్వారా చేనేత కార్మికులు, రైతులు అభివృద్ధి చెందాలి

● జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ లక్ష్మయ్య

**అమరచింత, మార్చి 2 ప్రభాతవార్త:** చేనేత కార్మికులు, రైతులు డీసీసీ బ్యాంకు ద్వారా రుణాలు పొంది అభివృద్ధి చెందాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ లక్ష్మయ్య అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో శ్రీ మార్కెండేయ దేవాలయ ఫంక్షన్‌హాల్‌లో డీసీసీ బ్యాంకు ఆత్మకూరు వారి ఆధ్వర్యంలో డిజిటల్ లావేదేవీలపై చేనేతీ కార్మికులకు, రైతులకు అవగాహన దస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీ బ్యాంకు ద్వారా చేనేత కార్మికులు నలుగురు గ్రూప్‌గా ఏర్పడితే ఒక్క గ్రూప్ కు రూ.2లక్షల రుణాలు మంజూరు చేస్తామని ఇప్పటికి 17 గ్రూప్ లకు రుణాలు, చేనేత కార్మికులకు అందించామని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ పాలసీ, ప్రధానమంత్రి సురక్షయోజన పాలసీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా సహకార బ్యాంకు ద్వారా రూ.1000 కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.670కోట్లు వ్యవసాయ రైతులకు, రూ.200కోట్లు వ్యవసాయ దీర్ఘకాలిక ఉన్నాయని, రూ.90కోట్లు మొండి బకాయిలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలను సంవత్సరంలోపే తిరిగి చెల్లిస్తే 4% వడ్డీ వస్తుందని అలాగే డీసీసీ బ్యాంకు ద్వారా ఉన్నత చదువులకు 60మంది విద్యార్థులకు రూ.25లక్షల చొప్పున రుణాలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు గాడి కృష్ణమూర్తిచ ఆత్మకూర్ డీసీసీ బ్యాంకు మేనేజర్ గోపాల్ గౌడ్, పురం వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేష్, మహంకాలి శేఖర్, రఘు తదితరులు ఉన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఈఓ లక్ష్మయ్య

## రాబోయే ఎన్నికల్లో రావుల చంద్రశేఖర్ పోటీ చేయాలి

● తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఏకగ్రీవ తీర్మానం

**వనపర్తి టౌన్, మార్చి2 ప్రభాతవార్త:** పట్టణ తెలుగుదేశం పార్టీ సమావేశంలో 2023 శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రావుల చంద్రశేఖర్ రెడ్డి పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించారు. వనపర్తిలో జరుగుతున్న అరాచక, అవినీతి పాలనలో ప్రజలు విసుగు చెందారని, అభివృద్ధితో పాటు రెండింతలు అవినీతి పెరిగి పోయిందనిఈసమయంలో ప్రజలు రావుల నాయకత్వం కోరుకుంటున్నారు అందుకే రావుల పోటీ చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మానాన్ని అన్ని మండల కమిటీలు ఆమోదించి రాష్ట్ర కమిటీకి పంపాలని సమావేశం కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి.రాములు, వెంకటయ్య యాదవ్, నందిమల్ల శారద, సయ్యద్ జమీల్, దస్తగిరి, ఎండి గౌస్, పట్టణ నాయకులు ఆవుల శ్రీను, కాగితాల లక్ష్మన్న, హెటల్ బలరాం, వహీద్, ఖాదర్, డి.బాబలరాజు, కొత్తగొల్ల శంకర్, అనిల్, నందిమల్ల వెంకటయ్య, గంధం కృష్ణయ్య, రాజు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ఎన్నికల్లో పోటీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం తెలుపుతున్న పట్టణ నాయకులు

## క్షయ వ్యాధిగ్రస్థులు అప్రమత్తంగా ఉండాలి

**అమరచింత, మార్చి 2 ప్రభాతవార్త:** క్షయ వ్యాధి గ్రస్తులు తుమ్మిన, దగ్గిన ఇతరులకు ఇబ్బంది కలగకుండా క్షయ వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా టీబీ ప్రోగ్రాం డా.సాయినాథ్ రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో డీఎమ్ ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధి గ్రస్తులకు డీఎమ్ ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగ్గు, తెమడ, రక్తంపడుట ఇలాంటి లక్షణాలు ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేసుకోవాలని అలాగే టీబీ ఉన్న వారు ఇతరులతో మాట్లాడే సమయంలో మాస్కు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కంటి వెలుగు కో ఆర్డినేటర్ పరిమళ, డా.శరత్, నిస్సార్, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్ గౌడ్, రెడ్ క్రాస్ సభ్యులుశ్యామ్, కలాంపాష, ఆశ వర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వనపర్తి రూరల్, మార్చి 2 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో బీసీ కాలనీలో రూ.18లక్షలు ఎస్సీ కాలనీలో రూ.5లక్షలు మొత్తం రూ.23లక్షలతో , 600మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొండన్న భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, యాదగిరి రెడ్డి, విజయబాబు, బాలయ్య, తోక తిరుపతయ్య, గొల్ల రాములు, మన్యం, బేరివెంకటయ్య, సాయి రాంగౌడ్, దత్తాత్రేయ, పంచాయితీ సెక్రటరీ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన సిలిండర్ల ధరను వెంటనే తగ్గించాలి



సిలిండర్ ధరలకు నిరసన తెలుపుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**వీపనగండ్ల, మార్చి2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుటుంబాలకు వాడుకునే సిలిండర్ ధరలను రూ.50 పెంచింది, హోటళ్లకు, వ్యాపార సంస్థలకు ఒక సిలిండర్ ధర రూ.350 పెంచింది. కూలీలు, రైతులు, కార్మికులు పేదలపై బారాలు మోపి సంవత్సరానికి రూ.5వేల కోట్లకు పైబడి పేద ప్రజల నుండి వసూలు చేస్తుంది. నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం. పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గోవర్ధనగిరి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్లు పెట్టి రాస్తారోకో చేయడం జరిగింది. పెంచిన సిలిండర్‌ల ధరలను తగ్గించాలని ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో నిధులు పెంచాలని, ఉపాధి కూలీలకు రోజు కూలీ నూ.600 ఇవ్వాలని వాచర్లకు పని దినాలు పెంచి కూలీ పెంచాలని రైతులు పండించిన పంటకు ధర నిర్ణయానికి చట్టం తేవాలని డిమాండ్ చేశారు. వీటిని నిరసిసూనత దేశ రాజదాని డిల్లీఓ ఏప్రిల్ 5వ తేదీన లక్షలాది మందితో ధర్నా ఉంటుందని అన్నారు. ఈ ధర్నాకు గ్రామ రైతులు, కూలీలు, కార్మికులు ఢిల్లీ ధర్నాకు వచ్చి పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు మద్దం శ్రీను, ఎస్.బిచ్చన్న, బి.కృష్ణయ్య, గణేష్, బాలచంద్రుడు, లక్ష్మీ, హనుమంతు, చాంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి టౌన్, మార్చి2 ప్రభాతవార్త:** బాలికల ఉన్నత పాఠశాల వనపర్తిలో మండల విద్యాధికారి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ ప్రేరణ తరగతులలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి, తెలుగు విషయ నిపుణులు ఎద్దుల యాదగిరి, మిందీ రజాక్ మియా, ఆంగ్లం శంకర్‌నాయక్, ఫిజికల్ సైన్స్ మధుసూధన్‌రెడ్డి, బయాలజి ఎం.శ్రీనివాసులుచ సోషల్ గోపాలకృష్ణ, గణితంపూల్యా నాయక్‌లు రిసోర్స్ పర్సెన్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 10వ తరగతిలో విద్యార్థులందరు 100%ఉత్తీర్ణత సాధించాలని 10/10 గ్రేడ్ తెచ్చుకోవాలని, విద్యార్థులు ఉన్నత స్థితిని పొందినప్పుడు ఉపాధ్యాయులు సంతోషిసానతరని మీరందరు గురుదక్షిణగా 10/10 జీపీఏ సాధించి ఇవ్వాలని తెలిపారు. ఆయా సబ్జెక్టుల రిసోర్స్ పర్సెన్స్ అందరు విద్యార్థులు 10/10 సాధించడంలో మెలుకువలను, పరీక్ష రాసేటప్పుడు పాటించాల్సిన నియమాలను, జాగ్రత్తలను విశదీకరించారు. మారిన ప్రశ్నాపత్రం విధానాన్ని, ప్రశ్నల తీరుతెన్నులలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

## ఇంటిని కూల్చి.. ప్రత్యామ్నాయ నివాస వసతి ఏర్పాటు

**వనపర్తి రూరల్, మార్చి 2 ప్రభాత వార్త:** వనపర్తి మండల పరిధిలోని రాజ పేట గ్రామంలో ఊరికి వెళ్లడానికి మధ్యలో ఉన్న చిట్యాల కృష్ణయ్య ఇల్లు ను గ్రామ సర్పంచ్ జ్యోతి మాధవరెడ్డి, వార్డు మెంబర్ గొడుగు ఎల్లయ్య, గ్రామ ప్రజలు అందరి సమక్షంలో ఇల్లు కూల్చి చిట్యాల కృష్ణయ్యకి మళ్లీ వేరే దగ్గర పునరావాసం కలిపించడం జరిగింది. ఎన్నో ఏళ్లగా ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజల సమస్యను గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



కృష్ణయ్య ఇంటిని కూల్చి వేస్తున్న దృశ్యం

## విద్యార్థులకు ప్రేరణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

**వీపనగండ్ల, మార్చి2 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీపనగండ్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ ప్రేరణ తరగతులు వీపనగండ్ల కాంప్లెక్స్ లో వీపనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల పాఠశాల, జడ్పీహెచ్ఎస్ గోవర్ధనగిరి, జడ్పీహెచ్ఎస్ కల్వరాల మొత్తం 68మంది విద్యార్థులకు గురువారం జడ్పీహెచ్ఎస్ కల్వరాలలో ఒకరోజు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీఓ కథలప్ప హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో తక్కువ సమయంలో ఎక్కువ ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. అదే విధంగా విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులుచంద్రశేఖర్, సుజాత, భానుచందర్, గోపాల్‌నాయక్, కేశవులు, శ్రీధర్‌రెడ్డి, సీఆర్పీవెంకటేష్ పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**అమరచింత, మార్చి 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గృహ అవసరాల సిలిండర్ ధరను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ యుదిరాజ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కల నర్సిములు గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను వ్యతిరేకిస్తూ బాస్టాండ్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజీల్, సిలిండర్ ధరలను విపరీతంగా పెంచిందని అన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సెన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, జడ్పీటీసీ సరోజ, ఆత్మకూర్ మార్కెట్ చైర్మెన్ ఎస్.ఎ రాజు, రఫి, జింకల రవి, రాజేందర్ రాజేశ్వర్‌రెడ్డి, డీసీ పురుషోత్తం, మహిమూద్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ ఆవరణలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

## బాధిత కుటుంబానికి హోంగార్డ్ ఆర్గనైజేషన్ అండ

- రూ.15వేల చెక్కు అందజేసిన ఎస్పీ నరసింహ



షహీన్‌బేగానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 2,ప్రభాతవార్త:** హోంగార్డు కుటుంబానికి హోంగార్డు ఆర్గనైజేషన్ అండగా ఉంటుందని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాన్స్‌కో లో విధులు నిర్వహిస్తున్న షేక్ ఖాదర్ అలీ విధులు గుండెపోటుతో మృతి చెందాడు. ఈమేరకు హోంగార్డు ఆర్గనైజేషన్ అండగా నిలుస్తూ షేక్ ఖాదర్ అలీ కుటుంబ సభ్యులు షహీన్‌బేగంకు రూ.15వేల చెక్కును మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఎస్పీ వెంట రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఉన్నారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన



మన ఊరు మన బడి పనులను పరిశీలిస్తున్న అధికారులు

**వీపనగండ్ల,మార్చి 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్వరాల ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎంపీడీఓ కథలప్ప, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా మన ఊరు మన బడి కి సంబందించిన పనులను పరిశీలించి మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులు, సత్యనారాయణ, సీఆర్పీ వెంకటేష్ పాల్గొన్నారు.

## పాపికొండల్లో వనపర్తి ఫోటోగ్రఫీ వర్క్‌షాప్..



ఫోటో వర్క్ షాప్‌లో తృతీయ బహుమతి అందుకుంటున్న కంచ రాజు

**వనపర్తి టౌన్,మార్చి2 ప్రభాతవార్త:** వనపర్తి ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27, 28వ తేదీలలో తూర్పుగోదావరి జిల్లా పాపికొండల్లో జరిగిన కొమ్ము కోయ, మత్స్యకారుల జీవన విధానం పై ఫోటోగ్రఫీ వర్క్ షాప్ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అనేకమంది ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఫోటో గ్రాఫర్లు ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో ఫోటోలు ఇచ్చారు.ఈ వర్క్‌షాప్‌లో దాదాపు 180 ఫోటోలు రాగా అందులో వనపర్తికి చెందిన కంచ రాజుకు తృతీయ బహుమతి, అలాగే అక్కల నాగరాజు గౌడ్‌కు కన్సోలేషన్ బహుమతి లభించింది. ఈ వర్క్ షాప్ న్యాయ నిర్ణేతలుగా ఈగ రవీందర్, హుస్సేన్ వ్యవహరించారు. అన్ని ఫోటోలను నిశితంగా పరిశీలించి సత్కరించారు.

## నేడు దేవరకద్రలో బీఆర్ఎస్ ధర్నా

**-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి**



**దేవరకద్ర,మార్చి 2 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి తెలిపారు. వాణిజ్య మరియు వంటగ్యాస్,సిలిండర్ ధరలను మరోసారి పెంచి సామాన్యుడిపై మరింత భారాన్ని మోపిన కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం స్థానిక పాత బస్టాండు వద్ద ఉదయం 10.30లకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున దేవరకద్ర,కొత్త కౌకుంట్ల మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,ప్రజాప్రథినిధులు,సర్పంచులు,ఆల యువసేన నాయకులు,వివిధ కమీటీల సభ్యులు,పార్టీ అనుబంద సంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరకావాలని ఆయన కోరారు.

## ఈశాన్య రాష్ట్రాలు త్రిపుర, నాగలాండ్, మేఘాలయలో బీజేపీ గెలుపుపై సంబరాలు



**వనపర్తి టౌన్,మార్చి 2 ప్రభాతవార్త:** త్రిపుర, నాగలాండ్, మేఘాలయ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం పై సంబరాలు పట్టణ అధ్యక్షులు బోయల రామ్మోహన్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్ లో బాణాసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుతూ విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి.కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, ఓబీసీ అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా కారనయదర్శులు పరుశురాం, శివారెడ్డి, జిల్లా కోశాధికారి భాషర్టీ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, బచ్చు రాము, బాబురావు, పట్టణఅధ్యక్షులు ప్రదాన కార్యదర్శులు సూగూరు రాయన్న సాగర్, పట్టణ ఉపాధ్యక్షులు విక్రమ్, రాష్ట్ర నాయకులు కొమ్ముసామెల్, నారాయణ, దాసరాజు ప్రవీణ్ గౌడ్, బాలనగర్ సూరి, జ్ఞానేశ్వర్,వెంకటేష్ నాయుడు,బాలరాజు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**లింగాల,మార్చి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కంటి వెలుగు పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బండి ఎల్లయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి అంబట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణే లక్ష్యంగా గ్రామాలకు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఉచిత అద్దాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. కంటి వెలుగును అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యాయులు జులేఖ, లీలావతి, ఎఎన్ఎం కమలాదేవి, ఆశ కార్యకర్త వరలక్ష్మి, గ్రామస్తులు కురుమయ్య, కృష్ణ, గద్ద శ్రవణ్‌కుమార్, సలేశ్వరం పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,మార్చి 2 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 12 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6231 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6109 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో విద్యకు అధిక ప్రాధాన్యత

- దేవుడు అవకాశం ఇస్తే చిన్నప్పటి నుండి మళ్లీ చదువుకోవాలని ఆశ ఉంది
- వనపర్తికి మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు వస్తాయని ఎవరూ ఊహించలేదు
- విద్యార్థులు జీవితంలో ఏదైన సాధించాలనే తపన కలిగి ఉండాలి
- వైద్య విద్య విద్యార్థులతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



విద్యార్థులతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి గ్రూప్‌ఫోటో

**వనపర్తి ప్రతినిధి,మార్చి 2 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు రోడ్డు వేసైడ్ మార్కెట్ ప్రారంభించిన అనంతరం మంత్రి నిరంజన్ రెడ్డి సమీపంలోని మెడికల్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ దేవుడు తనకు మళ్లీ అవకాశం ఇస్తే చిన్నప్పటి నుండి చదువుకోవాలన్న ఆశ ఉన్నదని మంత్రి పేర్కొన్నారు. వనపర్తికి మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు వస్తాయని ఎవరూ ఊహించలేదని అద్భుతాలను నిజం చేసి చూయించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని గతంలో చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఉండేవని తెలంగాణ లో చదువుకోవడానికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రతి విద్యార్థికి జీవితంలో ఏదైన సాధించాలని తపన కలిగి ఉండాలని మెడికల్ కళాశాల,వసతి గృహాలను వీలైనంత త్వరగా నిర్మాణం చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. వనపర్తి చుట్టూ అందమైన విహార ప్రదేశాలు చెరువులు, స్వచ్ఛమైన గాలి కలిగి ఉన్నాయని విద్యార్థులు వాటిని ఆస్వాదించాలని పిలుపునిచ్చారు. వనపర్తి మెడికల్ కళాశాలలో సేవలు అందిస్తున్న అందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ కళాశాలలో చదువుతున్న పలువురు విద్యారుంథలను మంత్రి ప్రశ్నలు అడిగి విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే డా.అబ్రహం, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సునందిని ఉన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## జాప్యం లేకుండా రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,మార్చి2 ప్రభాత వార్త:** గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నారాయణపేట మున్సిపాలిటీ అధికారులతో అదనపు కలెక్టర్ రోడ్డు విస్తరణ పనులు జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి వీర సావర్కర్ చౌరస్తా వరకు ఖర్చుతో సుందరీకరణలో భాగంగా చేపట్టిన విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇరువైపులా వైకింగ్ ట్రాక్, మురుగు కాల్వల పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజలకుఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే వాణిజ్య పన్నులను వసూలు చేయాలన్నారు. ఐడిఎస్ఎంటి బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి డిజిటల్‌నంబరింగ్ నమోదు చేయాలన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలుఅభివృద్ధి కార్యక్రమాలను వేగ వంతం చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో అక్రమ కట్టడాలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునిత, ఏఈ మహేష్, యూసుఫ్, అజీం,రవితేజ, చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్



కలెక్టరేట్‌లో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి 2 ప్రభాతవార్త:** నూతన కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. కొల్లాపూర్ చౌరస్తా నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని నూతన కలెక్టరేట్ బ్యూటిఫికేషన్ సిసి రోడ్ల నిర్మాణ పనులను గురువారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హార్టికల్చర్ అధికారితో సమన్వయం చేసుకుని మొక్కలు నాటే ప్రక్రియను వారంలో పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. ఆవరణలో గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యమిస్తూ దట్టమైన గ్రీనరీ ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఏ రకమైన మొక్కలను ఎక్కడ నాటాలి మొక్కల సైజులను హార్టికల్చర్ అధికారితో చర్చించి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక్కడ ఖాళీ స్థలం కనబడకుండా మొక్కలతో సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రానున్న పది రోజుల్లో అన్ని పనులు పూర్తయ్యేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ పనుల పురోగతిపై అధిక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సుందరీకరణ పనుల పురోగతిపై అధిక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఈఈ భాస్కర్,హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్‌రావు, అనిల్‌ప్రకాష్, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## రాజకీయ భిక్షపెట్టిన నాయకుడిని విమర్శించడం అహంకారం కాదా..

- ప్రశ్నిస్తే సహనం కోల్పోయి కేసులు పెట్టడం ప్రజాస్వామ్యమా?
- ఇంటింటికి తెలుగుదేశం విజయవంతం చేయాలి
- టీడీపీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల అశోక్

**వనపర్తి టౌన్,మార్చి 2 ప్రభాతవార్త:** ఇంటింటికి తెలుగుదేశంలో పార్టీ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కార్యాచరణ కోసం పట్టణ టీడీపీ పార్టీ సమావేశంలో నందిమల్ల అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ పరిశీలకులు బొలమోని రాములు హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నందిమల్ల అశోక్ మాట్లాడుతూ బారత రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఒక సంచలనం అని నందమూరి తారకరామారావు ఎన్నో సంక్షేమ పథకాలు పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, 2రూపాయలకు కిలో బియ్యం, పక్క గృహాలు, రైతులకు కరెంట్ రాయితీ,గురుకుల పాఠశాలలు,పేదలకు జనతా వస్త్రాలు పథకాలు తీసుకొచ్చి ఆదర్శంగా నిలిచారు. తెలుగవారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించి ఎన్టీఆర్ అయితే ఆత్మవిశ్వాన్ని కల్పిస్తూ పార్టీని ముందుకు తీసుకువెళ్లిన ఘనత చంద్రబాబు అని అన్నారు. హరిజన, గిరిజన బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన టీడీపీ పార్టీని నిర్వీర్యం చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందని ఇట్టి కుట్రలను తిప్పికొట్టి ఇంటింటికి తెలుగు దేశం ద్వారా బలోపేతం చేసే బాధ్యత నాయకుల మీద ఉందని అన్నారు. టీడీపీ ఎక్కడ అని అవమానపరిచి హేళన చేసిన వారికి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులురావుల చంద్రశేఖర్‌ని గెలిపించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి ఇంటింటికి తెలుగుదేశం పార్టీతో పాటు అవసరమైన చోట పార్టీ దిమ్మెలు నిర్మించి తెలుగుదేశం జెండా ఎగురవేయాలని అదే విధంగా వివిధ కారణాల చేత పార్టీ వీడిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కొత్త వారిని కూడా పార్టీలో చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు



ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మక్తల్,మార్చి 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నిస్వామి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పట్టణంలో రాయల్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ మార్గ నిర్దేశకుడు గంప నాగేశ్వర్‌రావు సరస్వతీ పూజా కార్యక్రమంతో ప్రారంభించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు ఏ విధంగా ఉండాలి, వారి వేషధారణ ఏ విధంగా ఉండాలి, విద్యార్థులతో వారు మెలగవలసిన విధానాలగురించిఉపాధ్యాయులతో చర్చించారు.కరోనా తర్వాత విద్యార్థులలో అనేక మార్పులు వచ్చాయని వాటిని ఎదుర్కొనే విధంగా ఉపాధ్యాయులు మరింత మార్పు చెందాల్సిన అవసరం ఉందని ప్రపంచంలో ప్రతి ఒక్కరిచే గౌరవింపబడే వ్యక్తి కేవలం గురువు మాత్రమే అని ఉపాధ్యాయుడు అంటే కేవలం సబ్జెక్టు బోధకుడుగా కాకుండా విద్యార్థులకు జీవితంలో ఎదురయ్యే అన్నిరకాల సందేహాలను నివృతి చేసే విధంగా తమ మేధస్సును పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రావు, ఉపాధ్యక్షులు రమేష్‌రావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజయ్య, మండల అధ్యక్షులు కర్నిస్వామి, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, కోశాధికారి డి. వెంకటేష్‌చారి, వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దదిన్నెలో ప్రారంభమైన కంటివెలుగు



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా. జ్ఞాని వెంకటపతిరాజు, పాల్గొన్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి హెచ్ఎం

**ఇటిక్యాల,మార్చి 2 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అందత్వ రహితలేని రాష్ట్రంగా తయారు చేసేందుకుగాను గ్రామాలలోని ప్రజలు కంటిచూపుతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు, ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేసేందుకు ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 19వ తేదీన ప్రారంభించింది. అందులో భాగంగా గురువారం మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని డా. జ్ఞాని వెంకటపతిరాజు, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివన్నతో కలిసి ప్రారంభించారు. మొదట రోజు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేసి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. దగ్గరచూపు ఉన్న వారికి కళ్లద్దాలను పంపిణీ చేసి దూరపు చూపు ఉన్నవారికి ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టినట్లు డా. జ్ఞాని వెంకటపతి రాజు తెలిపారు. పెద్దదిన్నెలో 7 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ పథకాన్ని గ్రామంలోని ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శివన్నలు కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, ఆప్తాలమిస్ట్ టెక్నిషియన్ మహేష్, డాటాఎంట్రీ ఆపరేటర్ యువరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఎఎన్ఎంలు మహేశ్వరి, లక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి2 ప్రభాతవార్త:** మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులను త్వరగా పూర్తి చేసి బిల్లుల కోసం ఎఫ్‌టీఓను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రజా వాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అదనపు కలెక్టర్ మనుచౌదరితో కలిసి మన ఊరు - మన బడి పురోగతి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో పాఠశా లల్లో ప్రహరిల నిర్మాణాలు, మరుగుదొడ్లు, కలర్స్, డైనింగ్‌హాల్, గార్డెనింగ్, విద్యుత్ తదితర 12 రకాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదే శించారు.ఆయా పనుల వారీగా ఎఫ్‌టీఓను ఆన్‌లైన్‌లో రానున్న 15 రోజు ల్లో ఒక్కొ మండలం నుంచి 10 శాతం ఎఫ్‌టీఓ నమోదు కార్యక్రమం నిర్వ హించాలని ఆదేశించారు. మన ఊరు -మన బడి పనులకు బిల్లుల చెల్లిం పులు ఎలాంటి జాప్యం లేదని, జాప్యమంతా బిల్లుల జనరేట్ చేయకపోవ డమేనని సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మొదటి విడత లో చేపట్టిన 290 పాఠశాలల్లో చాలా వరకు పాఠశాలల్లో పనులు పూర్తి కావ స్తున్నాయని, వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించేందుకు రానున్న 15 రోజుల్లో ఎఫ్‌టీఓలను అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా విద్యాశాఖ ఇంజనీయర్ అధికారులు సంయుక్తంగా పనుల పురోగతికి తోడ్పాటునందించాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియల్లో ఉన్న పనులపై పంచాయతీ రాజ్ ఎస్సీ నాగర్‌కర్నూల్ జిల్లా పను లపై నిర్లక్ష్యంగా చేస్తున్నారని, అందుకు ఆయన వివరణ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల వారిగా ఏఈలతో సమీక్షించారు. పనులు ఆటం కం లేకుండా వేగవంతం చేయాలని ఎఫ్‌టీఏల నమోదుపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఈఓ గోవింద రాజులు, ఆర్అండ్‌బీ ఈఈ భాస్కర్, పీఆర్ ఈఈ దామోదర్‌రావు, డీఈలు ప్రతాప్, దామోదర్‌రావు, ఏఈలు తదితరలు ఉన్నారు.

## పోలింగ్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్



అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ ఎస్.మెతిలాల్‌నాయక్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి2 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించేందుకు పోలింగ్ నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ మోతిలాల్‌నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లు, పీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో పీఓలు మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమైనదని పేర్కొన్నారు.ప్రతి పీఓ ఎన్నిల నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల రోజు ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో ముందు రోజు అన్ని ఏర్పాట్లు సమకూర్చుకోవడం మొదలుకొని పోలింగ్ మెటిరియల్ తీసుకోవడం, పోలింగ్ నిర్వహణ ప్యాకింగ్ వరకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షలు వారు ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇవ్వగా అదనపు కలెక్టర్ మరింత విశ్లేషించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్, పీఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కరపత్రాల విడుదల

**దేవరకద్ర,మార్చి 2 ప్రభాతవార్త:** రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతాకుమారి కోరారు. దేవరకద్ర మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాలల్లో గురువారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆమె ప్రసాంగించారు. మాణిక్‌రెడ్డి ఉపాధ్యాయ పక్షపాతన్నారు. ప్రశ్నించే గొంతుకకు మనందరం అండగా నిలువాల్సిన అవసరం ఎంతైన ఉందాన్నారు. అందుకే ఆయనకు మొదటి ప్రధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. ప్రభుత్వ విధ్యారంగ పరిరక్షణకోసం,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో తన వాణిని మాణిక్‌రెడ్డి వినిపిస్తారన్నారు. అంతేగాకుండా ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఎమ్మెల్సీ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఉమాదేవి,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,జిల్లా కార్యదర్శి కనకమ్మ,ప్రధానకార్యదర్శి డి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**అలంపూర్,మార్చి 2 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా సమీపంలో ఆర్. కిశోర్ కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం 9వతేదీన గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని ఆర్. కిశోర్‌ని ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలి స్టులు జాన్, రంగముని, విజయ్‌భాస్కర్, గోపాల్, వెంకట్రాములు, పాండు పాల్గొన్నారు.